క్లుప్తంగా

ఆధ్యాత్మికతతో సంపూర్ణ ఆరోగ్యం


సూర్య నమస్కారాలు చేస్తున్న యోగా సాధకులు

హిందూపురం టౌన్: మానసికంగా, ఆధ్యాత్మికంగా ముందుకు సాగితే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని సరస్వతీ విద్యామందిరం అనంతపురం సమితి సైక్యనిక ప్రముఖ్ నాగభూషణం అన్నారు. శుక్రవారం రథసప్తమి సందర్భంగా పట్టణంలోని వివేకానంద యోగా కేంద్రం వద్ద 108 సూర్య నమస్కారాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ అందరూ యోగా తప్పనిసరి చేయాలన్నారు. ఆది నుంచి నేటి వరకు సమస్త జీవరాశి సూర్యుని వలనే మనుగడ సాగిస్తున్నాయని చెప్పారు. సూర్య నమస్కారాలు చేయడం వల్ల ప్రత్యేకంగా, పరోక్షంలో ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు. కార్యక్రమంలో యోగా కేంద్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్‌బాబు, రమేష్, సదానంద, వెంకటేష్, శంకరప్ప, మహేంద్ర, రాజేశ్వరి, భారతి, యోగా సాధకులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి కృషి


నార్శింపల్లిలో పర్యటిస్తున్న చరణ్‌రెడ్డి

గోరంట్ల: పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పనిచేస్తున్నారు. పేదలకు మరింత మంచి జరగాలంటే మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలి' అని మంత్రి ఉషశ్రీచరణ్ భర్త చరణ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని నార్శింపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని ఎర్రబల్లి, బూడిదగడ్డపల్లి, చింతలపల్లి, బాలన్నగారిపల్లి, నార్శింపల్లి గ్రామల్లో సర్పంచ్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలసి ఆయన ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. జెడ్పీటీసీ సభ్యులు పాలేజయరాంనాయక్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు గంపల రమణారెడ్డి, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు బాషా, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్‌సాహెబ్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పోతులరామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో సత్తా చాటాలి


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ప్రగతి

హిందూపురం టౌన్: ప్రభుత్వ ఉద్యోగం పొందేలా విద్యార్థినులు పోటీ పరీక్షలలో సత్తా చాటాలని ఎస్ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రగతి, హైదరాబాద్ అప్టెక్ జాబ్స్‌కు చెందిన అధ్యాపకులు నారాయణ, సాయి వివేక్ సూచించారు. ఏపీపీఎస్సీ, ఇతర పోటీ పరీక్షల కోసం సన్నద్ధతపై శుక్రవారం స్థానిక కళాశాలలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పలు సూచనలు చేశారు.

వాటర్‌ప్లాంట్ నిర్వాహకులు ఎన్‌ఓసీ తీసుకోవాలి

మడకశిర: మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని వాటర్ ప్లాంట్ యజమానులు తప్పని సరిగా ఎన్‌ఓసీ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రంగస్వామి ఒక ప్రకటనలో సూచించారు. వాటర్ ప్లాంట్‌కు చెందిన పరికరాలను రెండు నెలలకోసారి మార్పు చేసి ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలన్నారు. పరికాలను మార్పు చేయని వాటర్ ప్లాంట్ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వ్యాపారవేత్తలుగా ఎదగాలి


మాట్లాడుతున్న అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ మేనేజర్ చంద్రమౌళి

హిందూపురం టౌన్: ఉపాధి కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా ఇతరులకు ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెంది రాబోయే తరాల వారికి ఆదర్శంగా నిలవాలని అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ మేనేజర్ చంద్రమౌళి, కార్యక్రమ మెంటర్ జ్యోతి, ఎంటర్‌ప్రెన్యూర్ షహీన్ సూచించారు. శుక్రవారం స్థానిక ఎస్‌డీజీఎస్ ఎంబీఏ కళాశాలలో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అటల్ ఇన్నోవేషన్ మిషన్ సౌజన్యంతో ప్రిన్సిపాల్ నాగేంద్రకుమార్ అధ్యక్షతన ఒకరోజు మేనేజ్‌మెంట్, కామర్స్ విద్యార్థులకు 'యాన్ అవేర్నెస్ వర్క్ షాప్ ఆన్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్షిప్' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు.

ఆర్‌బీకేలు .. రైతు నేస్తాలు

- అన్నదాతలకు అన్ని విధాలా భరోసా ఇస్తున్న ఆర్బీకేలు
- గ్రామస్థాయిలోనే ఎరువులు, విత్తనాల సరఫరా
- పంటల బీమా, ఈ క్రాప్ నమోదులో అన్నదాతకు అండ

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రైతే రాజయ్యాడు. అందరికీ అన్నం పెట్టే అన్నదాతకు ప్రభుత్వం అడుగడుగునా అండగా నిలుస్తోంది. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని రకాల సేవలూ అందిస్తూ వారికి అండగా నిలిచింది. దీంతో అన్నదాతలు ఆనందంగా జీవిస్తున్నారు.

నాడు


టీడీపీ ప్రభుత్వ హయాంలో విత్తనకాయల కోసం ఎండలో అవస్థ పడుతున్న రైతులు (ఫైల్)

నేడు


వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మడకశిరలో గ్రామస్థాయిలోని ఆర్బీకే వద్ద విత్తన కాయలను తీసుకుంటున్న రైతులు (ఫైల్)

మడకశిరరూరల్/గుడిబండ: విత్తనం వేసినప్పటి నుంచి దిగుబడి కోనుగోలు చేసే వరకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోంది. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు, మందులు, వ్యవసాయ పరికరాలు రైతులకు గ్రామ స్థాయిలోనే సరఫరా చేస్తోంది. దీంతో ఎరువులు, విత్తనాలు కోసం రైతులు పడిగాలుపులు పడాల్సిన దుస్థితి తప్పింది.

మడకశిర నియోజక వర్గం వివరాలు

మండలం	ఆర్బీకేల సంఖ్య
మడకశిర	20
గుడిబండ	15
రొళ్ల	10
అగళి	11
అమరాపురం	15


దేవరహట్టిలోని రైతు భరోసా కేంద్రం

రైతుల ఇబ్బందులకు చెక్

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని గ్రామస్థాయిలో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ప్రతి ఏడాది పంటల సాగు సీజన్‌లో రైతులు విత్తనాలు, ఎరువులు సకాలంలో ఆర్బీకేలో సరఫరా చేసి పంటల సాగును ప్రోత్సహిస్తోంది. రైతు ఆర్థికాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తోంది. ఆర్బీకే సిబ్బంది రైతుకు అందుబాటులో ఉంటూ సాగు ప్రారంభం నుంచి వ్యవసాయ సూచనలు, సలహాలను అందిస్తున్నారు. రైతులు మరింతగా ఆసక్తిని పెంచుకుని పంటలను సాగు చేసి మంది దిగుబడులు పొందే విధంగా చైతన్యం కలిగిస్తున్నారు. సాగు చేసిన పంటలను పరిశీలించి ఈక్రాప్ నమోదు చేసి ప్రభుత్వం అందించే రాయితీలతో రైతుకు లబ్ధి చేకూరుస్తున్నారు.

ఆర్బీకే ద్వారా అందించే సేవలు

- సబ్సిడీ విత్తనాల పంపిణీ
- సర్టిఫైడ్ హామీతో కూడిన ఇన్‌పుట్‌ల సరఫరా
- ఈ క్రాప్ బుకింగ్‌కు రైతు డేటా బేస్ అప్‌లోడ్ చేయడం
- పంట సాగుదారుల హక్కు ధ్రువీకరణ పత్రం జారీ
- విత్తన సేకరణ కార్యకలాపాలు
- పీఎం కిసాన్, వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ సున్నావడ్డీ వంటి పంట రుణాల కోసం డేటా అప్‌లోడ్ చేయడం
- వివిధ పథకాల కింద లబ్ధిదారులందరికీ సామాజిక తనిఖీ, అంటే ప్రకృతి వైపరీత్యాలు, సబ్సిడీ విత్తనాలు మొదలైనవి
- డిజిటల్ లైబ్రరీ ద్వారా తెగుళ్లు, వ్యాధులపై అవగాహన కల్పించడం
- పొలంబడి, సీడ్ విలేజ్ ప్రోగ్రాం మొదలైనవి
- విత్తన పరీక్ష (భౌతిక స్వచ్ఛత, ఆకురోత్పత్తి పరీక్ష)
- స్ప్రెయర్స్ వంటి చిన్న వ్యవసాయ పరికరాలు అద్దెకు తీసుకోవడం
- అన్ని ప్రభుత్వ పథకాలకు సేవా కేంద్రం
- బీజామృతం మొదలైన సహజ, ఉత్పత్తులపై ప్రదర్శనలు నిర్వహించడం
- రైతుల డేటాబేస్, నేల ప్రొఫైల్ నిర్వహణ

రైతుకు అండగా ఉన్నాయి



గత టీడీపీ ప్రభుత్వంలో పనులన్నీ మానుకొని విత్తనకాయల కోసం మండల కేంద్రానికి వెళ్లి పడిగాలుపులు కాయాల్సి ఉండేది. ఎరువులు పొందడానికి కూడా అదే పరిస్థితి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన ఆర్బీకే ద్వారా గంట వ్యవధిలో విత్తన కాయలు, ఎరువులు ఇబ్బంది లేకుండా తీసుకొంటున్నాం. రైతులకు ఆర్బీకేలు అన్ని విధాలా అండగా ఉంటున్నాయి.

– శ్రీరామరెడ్డి, ఎల్లోటి, మడకశిర మండలం

ఇబ్బందులు తప్పాయి



గతంలో విత్తనాలు, ఎరువుల కోసం మండల కేంద్రానికి వెళ్లి ఎన్నో ఇబ్బందులు పడ్డాం. గ్రామంలో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేయడంతో విత్తనాలు, ఎరువులు పొందడానికి ఇబ్బందులు తప్పాయి. ఆర్బీకేలో పేరు నమోదు చేసుకుంటే మరసటిరోజే ఆర్బీకే సిబ్బంది విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. పంట పొలాల్లో పర్యటించి సూచనలు, సలహాలను అందిస్తున్నారు.

– వెంకటేష్, ఆర్.అనంతపురం, మడకశిర మండలం

జగనన్నకు రుణపడి ఉంటాం



గ్రామాల్లోనే రైతులకు అన్ని రకాలుగా ఆర్బీకేల ద్వారా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుండటం గొప్ప విషయం. దేశంలో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత నిజంగా 'రైతును రాజు చేశారు. ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పనిలేకుండా రైతు భరోసా, నష్టపరిహారం డబ్బులు బ్యాంకు ఖాతాల్లోనే పడుతున్నాయి. సీఎం జగనన్నకు రైతాంగమంతా రుణపడి ఉంటాం.

– రఘు, ఫణారం, గుడిబండ మండలం

సకాలంలో ప్రభుత్వ సేవలు



ప్రభుత్వం గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన ఆర్బీకేల ద్వారా రైతు ఇబ్బంది పడకుండా సకాలంలో ప్రభుత్వ సేవలను అందిస్తున్నాం. తెగుళ్ల సోకినా తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నాం. పంటసాగు సీజన్‌లో రైతు అధిక దిగుబడి సాధించేలా అన్నదాతలకు అవగాహన కల్పిస్తున్నాం. విత్తనం పంపిణీ మొదలు అన్నిరకాల సేవలతో రైతులకు ఏఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

– కృష్ణమీనన్ ఏడీఏ, మడకశిర డివిజన్

'పురం' అభివృద్ధే ధ్యేయం


నింకంపల్లిలో డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ

హిందూపురం: పురం మున్సిపాల్టీ అభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎస్.దీపిక తెలిపారు. పట్టణ పరిధిలోని 22వ వార్డు నింకంపల్లిలో కౌన్సిలర్ ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో డ్రైనేజీల నిర్మాణానికి భూమి పూజ, 7వ వార్డు ముక్కడిపేటలో కౌన్సిలర్ నసిరాభాను, షఫీ ఆధ్వర్యంలో డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ నింకంపల్లిలో ఏళ్ల తరబడిగా డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బంది పడుతూ వచ్చారన్నారు. ప్రస్తుతం రూ.12 లక్షల వ్యయంతో నింకంపల్లిలో నూతనంగా డ్రైనేజీ, 7వ వార్డుల్లో ముక్కిడిపేటలో రూ.20 లక్షలతో రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నామని చెప్పారు. మరో రెండేళ్లలో అన్నివార్డుల్లో అవసరమైన రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ జబీవుల్లా, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫిర్దోస్, కౌన్సిలర్లు నాగేంద్రబాబు, ఆసీఫ్, పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్ మన్సూర్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నాగరాజుకు సన్మానం


నాగరాజును అభినందిస్తున్న న్యాయవాదులు

పెనుకొండ: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీగా పట్టణానికి చెందిన న్యాయవాది నాగరాజు ఎంపిక కావడంతో పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే కోర్టు ప్రాంగణంలోని బార్ రూమ్‌లో నాగరాజును ఘనంగా సత్కరించారు. న్యాయవాదులు అశ్వర్థనారాయణ , వినోద్‌నాయక్, జాబీర్, శ్రీనివాసులు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ దేవరాయల జయంతి


శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక


రాయల విగ్రహానికి పూలమాల వేస్తున్న ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్, నాయకులు

హిందూపురం: జిల్లాలో అధిక జనాభా కల్గిన బలిజలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని , జనాభా ప్రాతిపాదికన బలిజలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని బలిజ సంఘం గౌరవ ధ్యక్షులు, ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ అన్నారు. శ్రీకృష్ణదేవరాయల జయంతిని పురస్కరించుకుని హిందూపురం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాలయ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానంతో పాటు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు వెంకటరాముడు, విజయ్‌కుమార్, రాయల్‌గోపాల్, ఉమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: ప్రజా సంక్షేమ పాలన సాగించిన మహాచక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు అని వైఎస్సార్‌సీపీ హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎస్.దీపిక అన్నారు. శుక్రవారం శ్రీకృష్ణదేవరాయల జయంతిని పురస్కరించుకుని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు.

పెనుకొండ: శ్రీకృష్ణదేవరాయల జయంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ప్రగతి శ్రీనివాసులు, రామాంజినేయులు, రవి, తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక విజయనగర్ కాలనీలో శ్రీకృష్ణదేవరాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. చారిత్రక పరిశోధకుడు మైనాస్వామి శ్రీకృష్ణదేవరాలయ ధర్మ పరిపాలనను తెలియజేశారు. అంతకు ముందు బైక్ ర్యాలీ నిర్వహించారు.

'సిద్ధం' సభను విజయవంతం చేద్దాం

అగళి: రాప్తాడులో ఈ నెల 18న జరిగే సిద్ధం సభ చరిత్రలో నిలిచిపోయేలా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈర లక్కప్ప, హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ తెలిపారు. శుక్రవారం అగళిలో వైఎస్సార్ సీపీ మండలస్థాయి నాయకులతో వారు సమావేశమయ్యారు. సిద్ధం సభ విజయవంతంపై పార్టీ నాయకులు చర్చించారు. వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులను సమాయత్తం చేయడానికి ప్రాంతాల వారీగా 'సిద్ధం' పేరుతో సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలను పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అందుకే మండలం నుంచి భారీగా పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు. ఈ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దిశానిర్దేశం చేస్తారన్నారు. మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్ మహేంద్రప్ప, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మడకశిర నుంచి 150 బస్సులు

మడకశిర: రాప్తాడులో ఆదివారం జరిగే వైఎస్సార్‌సీపీ 'సిద్ధం' సభకు నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈర లక్కప్ప కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం చేయడంతో పాటు మేనిఫెస్టోను ప్రకటిస్తారని తెలిపారు. మడకశిర నియోజకవర్గం నుంచి కార్యకర్తలు వెళ్లడానికి 150 బస్సులను ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యకర్తలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.


రొళ్లలో కార్యకర్తలతో సమీక్షిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈర లక్కప్ప

హిందూపురం: రాప్తాడులో ఈనెల 18న నిర్వహించనున్న సిద్ధం సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చరిత్రలో నిలిచిపోయే విధంగా విజయవంతం చేయాలని హిందూపురం నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ అధ్యక్షతన మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్లు జబీవుల్లా, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, కొటిపి హనుమంతరెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధం సభ విజయవంతంపై వారు చర్చించారు. నియోజక వర్గంలోని ప్రతి మండలం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలిరావాలన్నారు. హిందూపురం నుంచి సుమారు 150 బస్సులను ఏర్పాటు చేశామన్నారు.

రొళ్ల: త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమని మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈర లక్కప్ప పేర్కొన్నారు. శుక్రవారం రొళ్ల పట్టణంలోని జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు స్వగృహంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఆదివారం రాప్తాడు సమీపంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే సిద్ధం సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో గుడిబండ జెడ్పీటీసీ భూతరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు నరసింహారెడ్డి, డీఎల్ యంజారేగౌడు, మాజీ మండల కన్వీనర్ తిమ్మప్ప, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.


పురంలో పోస్టర్లను విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు

పరిగి: రాప్తాడులో ఈనెల 18న జరుగనున్న సిద్ధం సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక బీరప్ప ఆలయ ప్రాంగణంలో మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కన్వీనర్ నరసింహమూర్తి, ఎంపీపీ సవిత ప్రభాకర్, జెడ్పీటీసీ శ్రీరామప్ప, తదితరులు పాల్గొన్నారు.


అగళి: అలంకరణలో రంగనాథస్వామి


మడకశిరలో అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న భక్తులు

ఆధ్యాత్మిక శోభ

మడకశిర/అగళి/మడకశిరరూరల్/రొళ్ల: మడకశిర పట్టణంలోని గాంధీ బజార్ సమీపంలో వెలసిన వీరభద్రస్వామి అగ్నిగుండ మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు.

- మడకశిర మండల పరిధిలోని నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఘనంగా రథ సప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివార్లను సూర్య ప్రభ వాహన సేవపై ఉంచి పుర వీధుల్లో ఊరేగించారు.
- రొళ్ల మండల పరిధిలోని రత్నగిరిలో వెలసిన సుబ్రహ్మణ్యస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం వైభవంగా వసంతోత్సవాన్ని నిర్వహించారు. పురాతన పాలబావి వద్ద విగ్రహాలను గంగా జలంతో శుద్ధి చేసి వసంతోత్సవం నిర్వహించారు.
- అగళి మండల పరిధిలోని నరసబుందిలో రంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం నుంచి పుర వీధి వరకూ భక్తులు రథాన్ని లాగారు.


మడకశిర: స్వామివార్లను ఊరేగిస్తున్న దృశ్యం


పాలబావి వద్ద వసంతోత్సవం ఇలా...

సంక్షిప్త సమాచారం

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి

అమరాపురం: రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎన్నికల్లో విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈర లక్కప్ప కోరారు. శుక్రవారం మండలంలోని అలదపల్లి, చిట్నడకు, హలుకూరు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల వద్దకు వెళ్లి పార్టీ కోసం పని చేయాలని కోరారు. ఆయన వెంట రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి వాగేష్, రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు ఉన్నారు.

నేటి నుంచి కోడిరంగనాథస్వామి ఉత్సవాలు

లేపాక్షి: మండలంలోని శిరివరంలో వెలసిన కోడిరంగనాథస్వామి ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభమవుతున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నాగేంద్రుడు తెలిపారు. శనివారం శ్రీవారి కల్యాణం, ఆదివారం బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తామన్నారు.

గురుకుల విద్యార్థులకు ఒకేషనల్ ట్రైనింగ్

లేపాక్షి: స్థానిక మహాత్మాజ్యోతిభా పూలే గురుకుల పాఠశాల, కళాశాలలో 9వ తరగతి విద్యార్థులకు శుక్రవారం నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్ ఒకేషనల్ ట్రైనింగ్‌లో భాగంగా శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పవర్‌లూమ్స్‌కు పంపించి శిక్షణ ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు.

21 నుంచి బీజేపీ ప్రజాపోరు యాత్ర

హిందూపురం టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపోరు యాత్రలో భాగంగా ఈ నెల 21 నుంచి 29 వరకూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ప్రజాపోరు యాత్ర చేపట్టనున్నట్లు జిల్లా ప్రజా పోరు యాత్ర కో కన్వీనర్ కేవీ చలపతి, అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శకుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.

ప్రశాంతంగా సర్వసభ్య సమావేశం

అగళి: ఎంపీపీ రేణుక అధ్యక్షతన ఎంపీడీఓ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా జరిగింది. ఎంపీపీ రేణుక అన్ని శాఖల అధికారులతో విడివిడిగా సమీక్ష నిర్వహించారు. మండలాధికారులు తమ శాఖల పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు.

పాఠశాల పరిశీలన

సోమందేపల్లి: మండలంలోని జూలకుంట గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం ప్రథం రాష్ట్ర పరిశీలన బృందం సభ్యుడు సూరి బాబు, సమగ్ర శిక్షణ పరిశీలకుడు మహేంద్రరెడ్డి పరిశీలించారు. ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లకు పలు సూచనలు చేశారు.

గుడిసె దగ్ధం

పావగడ: తాలూకాలోని వైఎన్ హొసకోట పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొన్నసముద్రం గ్రామంలో గాద్రప్ప, హనుమక్క దంపతులకు చెందిన గుడిసె అగ్నికి ఆహుతైంది. గురువారం రాత్రి ఉన్నఫలంగా నిప్పంటుకోవడంతో ఈ ఘటన జరిగింది. రూ.30 వేల నగదు, సరిఫికెట్లు కాలిపోవడంతో బాధితులు కన్నీరుమున్నీరయ్యారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేయూత

రొళ్ల: రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేయూతనిస్తోందని ఎంఈఓ శ్రీధర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వన్నప్పపాళ్యం ప్రాథమిక పాఠశాలను ఆయన పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.

న్యాయం చేయాలని వినతి

హిందూపురం టౌన్: తనకు రావాల్సిన డబ్బులను అడిగితే నరేష్ అనే వ్యక్తి తనపైనే తప్పుడు కేసులు పెట్టిస్తూ.. అసత్య ఆరోపణలు చేస్తున్నారని భారతి అనే మహిళ వాపోయింది. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నరేష్‌కు ఇచ్చిన డబ్బులకు చెక్కులు ఇచ్చాడని, అలాగే తన వాటర్ ప్లాంట్ సమీపంలోని స్థలాన్ని అగ్రిమెంట్ చేయించాడన్నారు. తనకు రావాల్సిన డబ్బులను ఇప్పించాలని అధికారులు, పోలీసులను వేడుకున్నారు.